www.eenadupratibha.net

# BOARD OF SECONDARY EDUCATION (TELANGANA)

## SUMMATIVE ASSESSMENT – II

## TENTH CLASS GENERAL SCIENCE

## PHYSICAL SCIENCE MODEL PAPER

### PAPER – I (TELUGU VERSION)

| సమయం: 2 గం. 45 ని. | **పార్టు A & B** | మార్కులు: 40 |
|---|---|---|

సూచనలు: **1.** మీకిచ్చిన **2** గంటల **45** నిమిషాల సమయంలో **15** నిమిషాలు ప్రశ్నపత్రం చదివి అవగాహన చేసుకోవడానికి కేటాయించారు.

**2.** మీకిచ్చిన జవాబు పత్రంలో పార్టు **– A** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**3.** పార్టు **– B** కు చెందిన ప్రశ్నలకు సమాధానాలు ప్రశ్నపత్రంలో సూచించిన స్థలంలో రాసి పార్టు **– A** జవాబు పత్రానికి జత చేయండి.

**4.** పార్టు **– A** లో మూడు సెక్షన్లు **(I, II, III)** ఉంటాయి.

**5.** సెక్షన్ **– III** లోని ప్రతి ప్రశ్నకు అంతర్గత వెసులుబాటు **(Internal Choice)** ఉంటుంది.

| సమయం: 2 గంటలు | పార్టు – A | మార్కులు: 35 |
|---|---|---|

**సెక్షన్ – I**

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ప్రతి ప్రశ్నకు ఒక మార్కు.

**iii)** ప్రతి ప్రశ్నకు **1 – 2** వాక్యాల్లో సమాధానం రాయండి. **7 × 1 = 7**

**1.** $CH_2 = CH_2 + H_2 \xrightarrow{Ni} CH_3 - CH_3$ అనేది ఒక సంకలన చర్య

$CH \equiv CH + H_2 \xrightarrow{Ni}$ ఈ చర్యకు క్రియాజన్యాలను ఊహించి రాయండి.

**2.** వ్యవసాయ భూముల్లో మట్టి pH విలువను ఎందుకు పరీక్షిస్తారు?

**3.** దహనచర్యలో ఆక్సిజన్ పాత్రను వివరించండి.

**4.** 'ఎండమావులు' ఏర్పడే విధానంపై ఏవైనా రెండు ప్రశ్నలు రాయండి.

**5.** పట్టకంతో ప్రయోగం చేసి ఏ భౌతికరాశిని కనుక్కోగలం?

**6.** పటంలో చూపిన విధంగా A, B, C నిరోధాలను వలయంలో కలిపారు. ప్రతి నిరోధం 18 W సామర్థ్యాన్ని వినియోగించుకుంటుంది. ఒక్కో నిరోధం ద్వారా ప్రవహించే విద్యుత్‌ను కనుక్కోండి.




**7.** విద్యుత్ ప్రవాహం ఉన్న తీగను అయస్కాంత క్షేత్రంలో ఉంచినప్పుడు ఏం జరుగుతుంది?


www.eenadupratibha.net

## సెక్షన్ – II

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ప్రతి ప్రశ్నకు రెండు మార్కులు.

**iii)** ప్రతి ప్రశ్నకు 4 – 5 వాక్యాల్లో సమాధానం రాయండి. **6 × 2 = 12**

**8.** రవి ఒక కటకాన్ని తయారు చేయాలనుకున్నాడు. దానికి అతడు ఏ సూత్రాన్ని ఉపయోగిస్తాడు? ఆ సూత్రం రాసి, అందులోని పదాలను వివరించండి.

**9.** నోటిలో pH విలువ ఎంత ఉన్నప్పుడు దంతక్షయం జరుగుతుంది? ఎందుకు?

**10.** ఒక మూలకం పరమాణు సంఖ్య 35. ఆవర్తన పట్టికలో దాని స్థానం ఎక్కడ ఉంటుంది? ఎందుకు?

**11.** a) వనస్పతి కొవ్వు (నెయ్యి) కంటే వనస్పతి నూనెలు ఆరోగ్యానికి మంచిది అంటారు. ఎందుకు?

b) ఆక్సిజన్ అణువు ఏర్పడే క్రమాన్ని లూయిస్ నిర్మాణంలో సాంకేతికాలతో చూపండి.

**12.** మానవుడి కంటిలోని సిలియరీ కండరాల ప్రాముఖ్యాన్ని వివరించండి.

**13.** జనరేటర్ తయారీకి వాడిన నియమాన్ని ఆనంద్ ప్రశంసించాడు. ఆ నియమం పేరేమిటి? ఆ నియమాన్ని తెలపండి.

## సెక్షన్ – III

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ప్రతి ప్రశ్నకు నాలుగు మార్కులు.

**iii)** ప్రతి ప్రశ్నలో ఇచ్చిన రెండు సమస్యల్లో ఏదైనా ఒక దాన్ని ఎన్నుకొని సమాధానం రాయండి.

**iv)** ప్రతి ప్రశ్నకు 8 – 10 వాక్యాల్లో సమాధానం రాయండి. **4 × 4 = 16**

**14.** ఒక పుటాకార దర్పణం నాభ్యంతరం కనుక్కోవడానికి కావలసిన పరికరాల జాబితా రాసి, ప్రయోగ విధానాన్ని వివరించండి.

**(లేదా)**

"అయస్కాంత బలరేఖలు సంవృత వలయాలు" అని ప్రయోగ పూర్వకంగా ఎలా నిరూపిస్తారు?

**15.** గాజు పట్టకానికి సంబంధించి కింది పదాలను నిర్వచించండి

a) పతన కోణం

b) బహిర్గామి కోణం

c) విచలన కోణం

ఒక కాంతి కిరణం గాజు పట్టకం ద్వారా ప్రసారం అయినప్పుడు ఏర్పడే విచలన కోణాన్ని రేఖాచిత్రం గీసి చూపండి.

**(లేదా)**

'R' వ్యాసార్ధం ఉన్న పారదర్శక గోళం గాలిలో ఉంది. దాని వక్రీభవన గుణకం 'n'. వస్తు దూరానికి సమానదూరంలో గోళానికి రెండోవైపు నిజ ప్రతిబింబం ఏర్పడాలంటే ప్రధానాక్షంపై గోళం ఉపరితలం నుంచి ఎంత దూరంలో వస్తువును ఉంచాలి?

**16.** కింది రసాయన సమీకరణాలను తుల్యం చేయండి.

i) Zn (ఘ.) + $AgNO_3$ (జ.ద్రా.) $\longrightarrow$ Zn $(NO_3)_2$ (జ.ద్రా.) + Ag (ఘ.)

ii) $Fe_2O_3$ (ఘ.) + C (ఘ.) $\longrightarrow$ Fe (ఘ.) + $CO_2$ (వా.)

iii) Ag (ఘ.) + $H_2$ (వా.) $\longrightarrow$ $Ag_2S$ (ఘ.) + $H_2O$ (ద్రా.)

iv) Cu (ఘ.) + $O_2$ (వా.) $\longrightarrow$ CuO (ఘ.)

**(లేదా)**

ఆవర్తన పట్టికలో ఒక పీరియడ్‌కు చెందిన 1వ గ్రూపు మూలకం X, 2వ గ్రూపు మూలకం Y. కింద తెలిపిన అంశాల పరంగా X, Y మూలకాలను పోల్చండి.

i) బాహ్య కక్ష్యలో ఉండే ఎలక్ట్రాన్‌ల సంఖ్య

ii) వాటి పరమాణు పరిమాణం, సంయోజకతలు

iii) వాటి అయనీకరణ శక్మం, లోహ లక్షణం

iv) వాటి క్లోరైడ్‌లు, సల్ఫేట్‌ల సాంకేతికాలు

**17.** కింది వాటిని వివరించండి.

a) స్వేదనం b) పోలింగ్ c) గలనం చేయడం d) విద్యుత్ విశ్లేషణం

**(లేదా)**

ఆల్కేన్‌లను పారాఫిన్‌లు అని ఎందుకు అంటారో తెలిపి, ఆల్కేన్‌ల ప్రతిక్షేపణ చర్యలను వివరించండి.

www.eenadupratibha.net
www.eenadupratibha.net

సమయం: 30 నిమిషాలు **పార్టు – B** మార్కులు: 5

సూచనలు: **i)** అన్ని ప్రశ్నలకు సమాధానాలు రాయండి.

**ii)** ప్రతి ప్రశ్నకు $\frac{1}{2}$ మార్కు.

**iii)** సమాధానాలను ప్రశ్నపత్రంలోనే రాయండి.

**iv)** దిద్దిన, కొట్టివేసి రాసిన లేదా చెరిపివేసి రాసిన సమాధానాలకు మార్కులు ఇవ్వరు.

**v)** ప్రతి ప్రశ్నకు ఇచ్చిన నాలుగు సమాధానాల్లో సరైన సమాధానాన్ని ఎన్నుకొని దాన్ని సూచించే పెద్ద అక్షరాన్ని **(A, B, C, D)** బ్రాకెట్లో రాయండి. $10 \times \frac{1}{2} = 5$

**1.** ప్రొపేన్ రసాయన ఫార్ములా? ( )

A) $C_3H_8$ B) $C_3H_6$ C) $C_3H_4$ D) $C_5H_8$

**2.** కుంభాకార దర్పణం ఏర్పరిచే వస్తు ప్రతిబింబం ఎల్లప్పుడూ.... ( )

A) పెద్దదిగా ఉంటుంది

B) చిన్నదిగా ఉంటుంది

C) వస్తు పరిమాణంతో సమానంగా ఉంటుంది

D) వస్తువు స్థానంపై ఆధారపడి ఉంటుంది

**3.** నీటిలో కరిగే క్షారాలను ఏమని పిలుస్తారు? ( )

A) తటస్థ B) క్షార C) ఆమ్ల D) క్షారయుత

**4.** కింది పదార్థాల్లో కటకం తయారీకి సాధారణంగా ఉపయోగపడేది ( )

A) నీరు B) గాజు C) ప్లాస్టిక్ D) అన్నీ

**5.** కిందివాటిలో వక్రీభవన సమయంలో మారని విలువ? ( )

A) తరంగదైర్ఘ్యం B) పౌనఃపున్యం C) కాంతి వేగం D) అన్నీ

**6.** 3d ఆర్బిటాల్ నిండిన తర్వాత ఎలక్ట్రాన్ ....లోకి ప్రవేశిస్తుంది. ( )

A) 4s B) 5s C) 4p D) 5p

**7.** నూతన ఆవర్తన పట్టికలో 3వ పీరియడ్‌లో ఉన్న మూలకాల సంఖ్య? ( )

A) 2 B) 8 C) 18 D) 32

**8.** పరమాణు ఆర్బిటాళ్ల సంకరీకరణ భావనను ప్రవేశపెట్టింది? ( )

A) లైనస్ పౌలింగ్ B) మోస్లే C) లూయిస్ D) కోసల్

**9.** ఓవర్‌లోడ్ వల్ల కలిగే ప్రమాదాలను నివారించడానికి ఉపయోగించే సాధనం? ( )

A) అమ్మీటర్ B) ఓల్ట్ మీటర్ C) స్విచ్ D) ఫ్యూజ్

**10.** అయస్కాంత క్షేత్ర ప్రేరణకు SI ప్రమాణం? ( )

A) టెస్లా B) వెబర్ C) వెబర్/ మీ. D) వెబర్ – మీ.

## PART - B: సమాధానాలు

1-A; 2-B; 3-D; 4-B; 5-B; 6-C; 7-C; 8-A; 9-D; 10-A.

www.eenadupratibha.net